# సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



వేడుకల్లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్, తదితరులు

మహబూబాబాద్ అర్బన్: ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయాలని అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు గిరిజన భవనంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.బలరాం నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 122 మంది అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశానికి అర్హత సాధించిన అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన రెండోరోజు శుక్రవారం జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో కొనసాగింది. డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ పర్యవేక్షణలో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 4 వరకు జరిగింది. పార్ట్‌టైం, ఫుల్‌టైం, ఇండస్ట్రియల్ ఎగ్జిక్యూటివ్స్ కేటగిరీల్లో పీహెచ్‌డీ ప్రవేశం కోసం మొత్తం 998మంది దరఖాస్తు చేసుకోగా.. సెప్టెంబర్‌లో నిర్వహించిన పరీక్షల్లో 694మంది అర్హత సాధించిన విషయం తెలిసిందే. రెండోరోజు మెకానికల్, ఈఈఈ, తదితర కోర్సులకు సంబంధించి 158మందికిగాను 122మంది హాజరయ్యారు. రెండురోజుల్లో హాజరుకాని వారి సంఖ్య మొత్తం 71మందికి చేరింది. ఉద్యోగులు వారి ధ్రువపత్రాలు పరిశీలించి రసీదులు అందజేశారు. పరిశీలన ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగుతుందని బాలునాయక్ చెప్పారు. అయితే రెండురోజుల్లో హాజరుకాలేకపోయిన వారికి కూడా తదుపరి రెండురోజుల్లో వచ్చేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కావునా అర్హత సాధించిన అభ్యర్థులంతా తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కలలు కనాలి.. సాకారం చేసుకోవాలి : ఎస్పీ

కొడిమ్యాల, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి కలలు కనాలి.. సాకారం చేసుకోవటానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. జేఎన్టీయూ నాచుపల్లి కళాశాలలో 'ఎమినెన్స్ ఫ్రెషర్స్-2కె25' పేరిట ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చట్టాన్ని గౌరవించే పౌరులుగా విద్యార్థులు ఎదగాలన్నారు. విద్య కేవలం ఉద్యోగం కోసమే కాదని.. మంచి వ్యక్తిత్వం పొందటానికి ఉపయోగపడే శక్తి చెప్పారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి.నర్సింహా మాట్లాడుతూ.. కళాశాలలో అన్ని రకాల సదుపాయాలున్నాయని.. సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలని సూచించారు. ప్రథమ సంవత్సరం నుంచే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ దిశగా సాగితే విజయం తథ్యమని పేర్కొన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు, పతకాలు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ డా.శ్రీనివాస్ పాల్గొన్నారు.



వేడుకలో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

Eenadu Jagtial Edition 08.11.2025

# కష్టపడి చదివితే ఉన్నత అవకాశాలు



ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, పట్టణ సీఐ మహేందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బలరాంనాయక్

నెహ్రూసెంటర్, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి ఉన్నత విద్యను చదువుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంసిద్ధులు కావాలని మహబూబాబాద్ అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో సూచించారు. పట్టణంలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.బలరాంనాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చన్నారు. పట్టణ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.